eekshanam.com

# ధిరుక్ ధిరుక్ తిల్లానా మ్యూజిక్ ఆల్బమ్ విడుదల

**Updated: 22-04-2017 12:42:48**



**డల్లాస్:** డల్లాస్‌లో ధిరుక్ ధిరుక్ తిల్లానా మ్యూజిక్ ఆల్బమ్ విడుదలైంది. రాజశేఖర్ సూరిభొట్ల దీనికి సంగీతం అందించారు. పద్మా ఖమ్మామ్‌కర్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించిన ఈ ఆల్బమ్‌లో మొత్తం ఆరు పాటలున్నాయి. సంతోష్ ఖమ్మామ్‌కర్, రమ్యా బెహరా, సుమంగళి, ప్రణవి ఆచార్య, సాయి శివాని ఈ ఆల్బమ్‌లోని పాటలు పాడారు. లక్ష్మీనాగ్ సూరిభొట్ల, శ్రీనివాస మౌళి రెండు పాటలు కంపోజ్ చేయగా చంద్రబోస్, వడ్డేపల్లి క్రిష్ణ, ఒక్కో పాట కంపోజ్ చేశారు. 250 మంది సంగీత ప్రియుల మధ్య ఈ మ్యూజిక్ ఆల్బమ్‌ను ఇండియన్ ఫ్రెండ్‌షిప్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ ప్రసాద్ తోటకూర ముఖ్య అతిథిగా హాజరై విడుదల చేశారు. కార్యక్రమంలో డాక్టర్ నర్సింహారెడ్డి యురిమిండి, సుబ్రహ్మణ్యమ్ జొన్నలగడ్డ, శారదా సింగిరెడ్డి, శ్రీనివాస్ ప్రభల, నాగలక్ష్మి సంతాన గోపాలన్, లక్ష్మీనాగ్ సూరిభొట్ల, ఒక్కోపాట విడుదల చేశారు.